క్లుప్తంగా

ఘనంగా బోనాల పండుగ


రెడ్డిగూడెంలో బోనాలతో వెళ్తున్న మహిళలు

మద్దిరాల : రెడ్డిగూడెం గ్రామంలో బోనాల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భోనాలతో ఆలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. ముత్యాలమ్మ, పోతురాజులకు నైవేద్యాలను సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ ముత్యాలమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర వేడుకల వ్యాఖ్యాతగా మల్లేష్



అర్వపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం నిర్వహించే స్వాతంత్య్ర వేడుకల నిర్వహణ ఖ్యాతగా అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ పీడీ, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.మల్లేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు డీఈఓ కె.అశోక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి : కెనరా బ్యాంక్ అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి కెనరా బ్యాంక్ మేనేజర్ వెంగల్‌రావు అన్నారు. బుధవారం వెంపటిలో దీకొండ సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంక్ వ్యవహార కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పవన్, పంచాయతీ కార్యదర్శి వీరేందర్, మాజీ సర్పంచ్ పద్మ పాల్గొన్నారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం నూతన ఎంపీడీఓగా తుమ్మల పవన్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ఎంపీఓ సందీప్‌కుమార్ పనిచేశారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి


మొక్క నాటుతున్న అధికారులు

ఆత్మకూరు (ఎస్) : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని గ్రీన్ క్రాస్ వ్యవసాయ సలహా అధికారి కేశగాని రాంబాబు అన్నారు. బుధవారం ముక్కుడుదేవులపల్లి, పాతర్లపహాడ్, ఏవీకే తండా గ్రామ పంచాయతీలకు ఐటీసీ ఎమ్మెస్‌కే సహకారంతో కామన్ ల్యాండ్ డెవలప్మెంట్ కోసం తొమ్మిది రకాల మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో గ్రీన్ క్రాస్ మండల కోఆర్డినేటర్ అనంతుల రవి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నాగుల్ మీరా, పరశురాములు, అంగన్వాడీ టీచర్ మంగతాయరు, పాతర్లపహాడ్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మ్యూచువల్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్


ప్రవీణ్‌కుమార్

సూర్యాపేటటౌన్: మ్యూచువల్ టీచర్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా లక్కపాక ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా ఎ.సీత, కోశాధికారిగా ఎం.రవీందర్‌లను నియమిస్తూ రాష్ట్ర మ్యూచువల్ టీచర్స్ ఫోరమ్ రాష్ట్ర శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణం వీరి నియామకాలు అమలులోకి వస్తాయని మ్యూచువల్ టీచర్స్ ఫోరమ్ రాష్ట్ర కోశాధికారి పులిచింతల నాగిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి

తిరుమలగిరి : ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జానిపాషా అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సామ కొండల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తోట శ్రవణ్‌కుమార్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ జాన్ మహ్మద్‌కి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గందసిరి యాదగిరి, ఉపాధ్యక్షుడు అజ్గర్, ప్రధాన కార్యదర్శి తులసి ప్రవీణ్, కోశాధికారి షేక్ ఇమామ్, సహాయ కార్యదర్శి మహేష్, ప్రచార కార్యదర్శి మహేందర్, శోభన్, రమేష్ పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్


సామాజిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

తుంగతుర్తి : ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు వైద్యసిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. వైద్యసిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉందని తన దృష్టికి వచ్చిందని, ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వంద పడకల ఆస్పత్రి నిర్మాణం ఆగిపోయిన విషయం జిల్లా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఆస్పత్రిలో రక్త పరీక్షలకు వచ్చే రోగుల నుంచి సేకరించిన నమూనాలను జిల్లా ఆస్పత్రికి వాహనంపై తీసుకెళ్లాల్సి ఉండగా ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం ఆస్పత్రిలోని గదులను, స్టోర్ రూములను, రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. అలాగే మందులు నిల్వ ఉన్న రూములో రికార్డులను పరిశీలించి, ఎంత స్టాక్ ఉందో సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్‌కుమార్, తహసీల్దార్ కంటమయ్య, ఎంపీడీఓ శేషుకుమార్, ఎంఈఓ బోయిని లింగయ్య, డాక్టర్లు, వైద్యసిబ్బంది, తదితరులు ఉన్నారు.

వైద్యురాలిని హత్య చేసిన వారిని శిక్షించాలి


ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న జూనియర్ డాక్టర్లు

సూర్యాపేటటౌన్ : కలకత్తాలో ట్రైనీ డాక్టర్ హత్యాచార నిందితుడిని వెంటనే కఠినంగా శిక్షించాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జూడాలు ఓపీ సేవలు బంద్ చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైద్యురాలిపై దాడి చేసి హత్య చేయడం అత్యంత దారుణమన్నారు. దేశంలో వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. వైద్య కళాశాలలు, ఆస్పత్రులు పెరుగుతున్నాయి కానీ సెక్యూరిటీ వ్యవస్థ లేదన్నారు. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రి వద్ద సెక్యూరిటీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సీసీటీవీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కలకత్తా సంఘటనలో న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదని, వైద్య సేవలు నిలివేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ డాక్టర్లు రాజశేఖర్, కుమార్, కిన్నెర, రోహిణి, జూనియర్ డాక్టర్లు వంశీ, పృథ్వీరాజ్, అజయ్, రంజిత్, షాహబాజ్, అన్వేష, అఫ్రీన్ పాల్గొన్నారు.

దోమల వ్యాప్తితోనే డెంగీ

పెన్‌పహాడ్ : గ్రామాల్లో దోమలు వ్యాప్తి చెందడంతోనే డెంగీ, మలేరియా వ్యాధులు సోకుతాయని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరాజు అన్నారు. పెన్‌పహాడ్ మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో ఇటీవల డెంగీ కేసు నమోదు కావడంతో బుధవారం గ్రామాన్ని సందర్శించి ఇంటింటి జ్వరం సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ చంద్రశేఖరరాజు, ఎంపీఓ సంజీవయ్య, పంచాయతీ కార్యదర్శి మునీర్, ఏఎన్ఎం సరిత తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

భానుపురి : ఈనెల 31న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభను విజయవంతం చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞానకేంద్రంలో ఈ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రామలింగమ్మ, కోశాధికారి జి.కావ్య, రమణ, దివ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ధర్మాపురం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు నెమ్మాది వెంకన్న మృతదేహాన్ని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు బుధవారం సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.10వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవయ్య, పంచాయతీ కార్యదర్శి షేక్ మునీర్, పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, జీపీ వర్కర్లు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా యాత్ర


తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

సూర్యాపేట : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ నుంచి రైతు బజార్ అంబేడ్కర్ విగ్రహం వరకు జాతీయ జెండాలతో తిరంగాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ఈ ర్యాలీతో పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జెండా చేరాలనే ఉద్దేశంతో ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ తమ ఇళ్లపై, కార్యాలయాలపై జాతీయ జెండాను ప్రదర్శించాలని కోరారు.

ఇస్తాళ్లాపురంలో మద్యపానం నిషేధం


ఇస్తాళ్లాపురం గ్రామ పంచాయితీ

ఆత్మకూర్(ఎస్) : ఇస్తాళ్లాపురం గ్రామ పంచాయతీలో ఎనిమిది సంవత్సరాలుగా సంపూర్ణ మద్యపాన నిషేధం కొనసాగుతోంది. మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బ తినడంతోపాటు ఆర్థికంగా నష్టపోతున్నామని, పోలీసు అధికారులు స్పందించి గ్రామంలో సారా , బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని 2015లో గ్రామస్తులంతా కోరారు. పోలీసుల సహకారంతో భారీ ర్యాలీ నిర్వహించి గ్రామంలో మద్యం అమ్మకాలు నిషేధిస్తూ తీర్మానం చేశారు. తీర్మానాన్ని అతిక్రమించి విక్రయాలు జరిపితే రూ.10 వేల జరిమానా విధిస్తామని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో గ్రామంలో మద్యం అమ్మకాలు బంద్ అయ్యాయి. అందరి సహకారంతో మద్యపాన నిషేధం విజయవంతంగా అమలవుతోంది.

ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- టీజీపీఎస్సీ సభ్యురాలు రజనీకుమారి


గ్రంథాలయ భవనం పనులను ప్రారంభిస్తున్న టీజీపీఎస్సీ సభ్యురాలు రజనీకుమారి

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగాల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించారని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యురాలు పాల్వాయి రజనీకుమారి చెప్పారు. జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో తన కుమార్తె డాక్టర్ ఐశ్వర్య, కుమారుడు అచ్యుత్‌ల జ్ఞాపకార్థం సొంతంగా రూ.5లక్షలతో నిర్మించ తలపెట్టిన గ్రంథాలయ భవన నిర్మాణానికి బుధవారం గ్రామస్తులు, పూర్వవిద్యార్థులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తాను టీజీపీఎస్సీ సభ్యురాలు అయ్యాక ఇప్పటికే 30వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. మరిన్ని ఉద్యోగాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో స్వచ్ఛందంగా నీటి సమస్యను పరిష్కరిస్తానని ప్రకటించారు. అనంతరం ఆమెను గ్రామస్తులు, పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, హెచ్ఎంలు కుంభం ప్రభాకర్, రవీందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు రత్నం లక్ష్మాజీ, మారం లింగారెడ్డి, చైర్‌పర్సన్ స్వప్న, బొడ్డు వెంకటనర్సు, బొడ్డు సోమరాజు, చెర్కుపల్లి లక్ష్మణ్, బి.మల్లేష్, వేములకొండ ఉప్పలయ్య, వెంకన్న, జీడి భాస్కర్, మహేష్, జె.నాగరాజు, ఎ.నాగరాజు, భిక్షం, బి.లక్ష్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

డబ్బులు రికవరీ చేయించాలి

మద్దిరాల : స్త్రీనిధి డబ్బులను వాడుకున్న వీబీకే నుంచి ఆ డబ్బులను రికవరీ చేయించాలని గోరెంట్ల మహిళా సంఘం సభ్యులు బుధవారం ఏపీఎం మైసయ్యకు ఫిర్యాదు చేశారు. మద్దిరాలలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో వారు మాట్లాడారు. మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెందిన వీబీకే స్త్రీనిధి డబ్బులను వాడుకుందని తెలిపారు. ఆమెపై ఫిర్యాదు చేయడంతో గతంలో మహిళ సామాఖ్య జిల్లా అధికారులు వచ్చి జూలై 20వరకు చెల్లించాలని గడువు ఇచ్చినట్లు తెలిపారు. అయినా వీబీకే ఇప్పటివరకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం హుండీని బుధవారం ఆలయ ఆవరణలో లెక్కించారు. 78 రోజులకు గాను రూ.3,71,977 ఆదాయం భక్తుల కానుకల ద్వారా వచ్చినట్లు ఆలయ అధికారి కుశలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ ఇన్‌స్పెక్టర్ బి.సుమతి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పలు వార్డుల్లో నెలకొన్ని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు అన్నారు. తిరుమలగిరిలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో వినియోగదారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఈ పాల్‌రాజు, ఏడీ రాములునాయక్, ఏఈ వేణుగోపాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేష్, పట్టణ అధ్యక్షుడు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

తిరుమలగిరి : మాదక ద్రవ్యాల నిర్మూలనపై తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం దామర శ్రీనివాస్, సూపర్‌వైజర్ కందుకూరి మంగమ్మ, సూపర్‌వైజర్ ఖైరూన్నీసా పాల్గొన్నారు.

వ్యక్తిత్వ నిర్మాణంలో విద్యార్థి దశ కీలకం

అర్వపల్లి : వ్యక్తిత్వ నిర్మాణంలో విద్యార్థి దశ కీలకమని బాలల పరిరక్షణ విభాగం జిల్లా కౌన్సిలర్ ఎ.శోభారాణి అన్నారు. అర్వపల్లిలోని నాగారం కేజీబీవీలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం పిల్లల చట్టాలు-వారి సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ శిరీన్ మహ్మద్, డీసీపీయూ లక్ష్మణ్, సీఆర్‌టీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డు మరమ్మతు

అర్వపల్లి : అర్వపల్లిలో ముత్యాలమ్మ దేవాలయానికి వెళ్లే డొంక దారి వర్షాలకు అధ్వానంగా మారింది. అయితే బోనాల పండుగ నేపథ్యంలో మహిళలు బోనాలతో ఈ దారి నుంచి ఆలయానికి వెళ్లే అవకాశం లేకపోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే సామేల్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నాగారం పీఆర్ డీఈ బాబూరావుకు ఎమ్మెల్యే ఫోన్ చేసి తాత్కాలికంగా ఈ రోడ్డు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. వెంటనే డీఈ మట్టి పోయించి డోజర్‌తో దారి మరమ్మతు చేపట్టారు. ఈ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి చేయించారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన మహరాజు, మేకల రాంబాబు, అల్వాల వెంకటస్వామి, బింగి శ్రీకాంత్, మామిడి శ్రీను, సురేష్, నగేష్, వీరస్వామి, సత్తయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక


సగరపు ప్రసాద్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి

సూర్యాపేట : మోదిన్‌పురం గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన 600 మంది కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డిలు పార్టీ కడువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు మోదినిపురం నుంచి నాయకులు, కార్యకర్తలు ట్రాక్టర్లు, ఆటోలు, మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసానికి ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో ఎంతోమంది యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ప్రోత్సాహించారని తెలిపారు. పార్టీలో పాత నాయకులను ఐక్యం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యువత భారీగా సభ్యత్వాలు తీసుకొని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎలిమినేటి అభినయంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, చత్రు నాయక్, నాయకులు కొడితల వెంకన్న, బోళ్ల రమణమ్మ, మస్తాన్, కస్నం జానయ్య, ఎల్లా చారి, చెరుకు సుధాకర్, చీమ వీరయ్య, చీమ సుధాకర్, భూక్య సైదా, పరిసయ్య, చిన్న వెంకన్న, శాంతి, నాగరాణి పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన అభినందనీయం


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేటటౌన్ : విద్యార్థులకు విద్యతో పాటు పర్యావరణంపై అవగాహన కల్పించడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత పిల్లలపై కూడా ఉందన్నారు. ప్రతి విద్యార్థికి మొక్కలపై అవగాహన ఉండాలని, ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. అనంతరం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూవేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి మాట్లాడారు. మొక్కల సంరక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషధ మొక్కల ఉపయోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గోలీ పద్మ, డీఎస్ఓ దేవరాజ్, ఎస్ఓ ఎర్రంశెట్టి రాంబాబు, సీజీఆర్ జిల్లా బాధ్యుడు మామిడి శంకర్, జన్య ఫౌండేషన్ మేనేజర్ శివకుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివకుమార్, విశ్వజ్ఞ చారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వరద కాల్వ ఆక్రమణపై విచారణ

నాగారం : మాచిరెడ్డిపల్లి గ్రామ శివారులోని ఊర కుంటకు వెళ్లే ప్రధాన వరద కాల్వను గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకొని పూడ్చివేశాడని రైతులు ఫిర్యాదు చేయడంతో బుధవారం స్థానిక తహసీల్దార్ బ్రహ్మయ్య, ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య, సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ ఐలయ్యలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడారు. వరద కాల్వ ఆక్రమణకు గురికాలేదని, గ్రామానికి చెందిన రైతులు తమ పట్టాభూమిలో మట్టి పోసుకోవడంతో ఊరకుంట వరద కాల్వ పూడిపోయిందని తెలిపారు. రైతులతో మాట్లాడి కాల్వ మట్టిని తొలగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సాయికుమార్, ఆర్ఐ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతల చేయూత


తుంగతుర్తిలో విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేస్తున్న దాత ఓరుగంటి సత్యనారాయణ


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీ హెచ్ఎస్‌లో ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ రేఖ


నూతనకల్ : పాఠశాలకు మైక్ సెట్ అందిస్తున్న దాత తూముల సురేందర్‌రావు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో బుధవారం విద్యార్థులకు టై, బెల్టులు, షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత ఓరుగంటి సత్యనారాయణ మాట్లాడారు. విద్యార్థులు దాతలు అందించిన సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రేఖ ఫౌండేషన్ తోడ్పాటు

అర్వపల్లి : విద్యాభివృద్ధికి రేఖ చారిటబుల్ ఫౌండేషన్ అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ బోయలపల్లి రేఖ చెప్పారు. మండలంలోని జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, కాసర్లపహాడ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించుటకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్లను బుధవారం ప్రారంభించారు. విద్యార్థులకు 1400 క్రీడా దుస్తులను అందజేశారు. అనంతరం రేఖను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలునాయక్, మాజీ సర్పంచ్, ఫౌండేషన్ డైరెక్టర్ మడ్డి పద్మ, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, శిగ నసీర్ గౌడ్, కుంభం కళ్యాణిమధు, హెచ్ఎంలు వెంకట్ రెడ్డి, యాకలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెన్త్‌లో ప్రతిభ కనబర్చిన వారికి సన్మానం

అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, అర్వపల్లి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి సన్మానించారు. సొంతంగా నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. 10 జీపీఏ సాధించిన మేకల మహేశ్వరి, చెన్నబోయిన పల్లవి, 9.7 జీపీఏ సాధించిన జాటోతు అనూష, గంట ఆనంద్‌కుమార్‌లను సన్మానించి షీల్డులు అందజేశారు. ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం.విజయలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మేకల సునీతరాంబాబు, వీఓఏ కృష్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నాగారం : విద్యార్థులకు టై, బెల్ట్, షూ అందజేస్తున్న దాతలు

నాగారం : విద్యార్థులు దాతలు అందజేసిన టై, బెల్ట్, షూ, బ్యాడ్జిలను సద్వినియోగం చేసుకోవాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బి.విష్ణుమూర్తి అన్నారు. బుధవారం పసునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు దేవకమ్మ, కె.రాఘవులు, కె.విజయలక్ష్మి, పాఠశాల సిబ్బంది కలిసి అందజేసిన రూ.25వేల విలువగల టై, బెల్ట్, షూ, బ్యాడ్జిలను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమన్నారు. పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామానికి చెందిన చిత్తలూరి యాదగిరి రూ.14,000 విలువగల బీరువా, ఎల్ఐసీ ఏజెంట్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ రూ.9,000 విలువగల బీరువా, అబ్బిమల్ల శ్రీరాములు రూ.5,000 విలువగల మైక్‌సెట్‌ను పాఠశాలకు బహూకరించారు. మామిడి అరవింద్ రూ.5,000, తొడుసు లింగయ్య రూ.1000, మంజుల రూ.500 లను విద్యార్థుల బహుమతుల కోసం అందజేశారు. అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.హరికిషన్, కె.సైదులు, వై.శివకుమార్, విజయలక్ష్మి, రాజు, ఆర్.శోభారాణి, కళమ్మ, శ్రీదేవి, జిలానీ, కె.వీరయ్య పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడం లక్ష్యం

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడమే ఫౌండేషన్ లక్ష్యమని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి అన్నారు. బుధవారం ఎర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చింతరెడ్డి సరిత మెమోరియల్ ఫౌండేషన్, హేమంతరెడ్డి సహకారంతో క్రీడాకారులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయోధ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఇక్బాల్, భాను పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

యడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు తూముల సురేందర్‌రావు తన కుమార్తె దీపిక జ్ఞాపకార్థం బుధవారం మైక్ సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి తనవంతుగా రూ. 15వేలు విలువ చేసే మైక్‌సెట్‌ను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకస్వామి, దేవేందర్, సైదులు, కారింగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్షరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం


తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం అక్షరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రతి ఏటా ఒక గ్రామాన్ని ఎంచుకొని విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న అక్షరం ఫౌండేషన్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీపీఎస్సీ సభ్యురాలు పాల్వాయి రజినికుమారి, మాజీ జెడ్పీటీసీ భిక్షం, మారం లింగారెడ్డి, రత్నం లక్ష్మాజీ, హెచ్ఎం రవీందర్‌రెడ్డి, అక్షరం ఫౌండేషన్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్, బొడ్డు స్వప్న, చింత భిక్షం, ఊట్కూరి రవీందర్, సీహెచ్.లక్ష్మణ్, బి.సోమరాజు, బి.రమేష్, జీడి వెంకన్న, బొడ్డు వెంకటనర్సు, దాసరి శ్రీను, అర్జున్, గోపి, శ్రీనాథ్, అంగన్‌వాడీ టీచర్లు జీడి రాధ, పరమేశ్వరి, అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.